రోడ్ల అభివృద్ధికి అధిక నిధులు

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ సిటీ, జనవరి 20 : జిల్లాలో రోడ్ల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం రేణుకా ఎల్లమ్మ ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, పాలక మండలి సభ్యులను అభినందించారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా 15 రోజుల్లో అంతర్గత రోడ్లను మంజూరు చేయడంతో పాటు పూర్తి చేస్తానని తెలిపారు. అనంతరం కనగల్ మండల కేంద్రంలో చౌరస్తాను పరిశీలించారు. కనగల్, తిమ్మనగూడెం రోడ్డును ప్రారంభించారు. రోడ్ల అభివృద్ధికి మండలానికి ఇప్పటికే రూ.100 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్వపల్లి, దానంచెర్ల రహదారిపై అర్వపల్లి వద్ద ఫ్లైఓవర్ కోసం భూములు పోవని స్పష్టం చేశారు. రూ. 900 కోట్లతో ఏఎంఆర్పీ ప్రధాన కాల్వ, డిస్ట్రిబ్యూటరీల లైనింగ్ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. బస్వాపూర్ పథకాన్ని నెలలో పూర్తి చేస్తామని, మహాత్మాగాంధీ యూనివర్సిటీలో నాలుగు భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ నెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తామన్నారు. ఆయన వెంట ఆర్డీఓ అశోక్‌రెడ్డి, ఈఓ జయరామయ్య, తాసీల్దార్ పద్మ, నాయకులు ఉన్నారు.

సహకార బ్యాంక్ శాఖ ప్రారంభం

తిప్పర్తి : మండలంలోని పజ్జురు గ్రామంలో నిర్మించిన పీఏసీఎస్ భవనం, ప్రైమరీ హెల్త్ సెంటర్, తిప్పర్తిలో ఏర్పాటు చేసిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్‌ను మంగళ వారం మంత్రి కోమటిరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, తాసీల్దార్ స్వప్న, నాయకులు పాశం రాంరెడ్డి, పాశం సంపత్‌రెడ్డి, బద్దం సుధీర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి

● ఎమ్మెల్యే బాలూనాయక్

సీసీరోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

మాల్, జనవరి 20: గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలూ నాయక్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం గొడకొండ్లలో సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మదనాపురం గ్రామ శివారులో గల లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరి భవానీ పవన్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 20: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు అర్హులైన వారికి అందేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజవకర్గంలోని తాసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్‌తో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 25 వరకు అధికారులు గ్రామ సభలను ఏర్పాటు చేసి అర్హులను గుర్తించాలన్నారు. సమావేశంలో మండలాల అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల న్యాయం చేయాలి : ఎస్పీ

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ శరత్ సీ పవార్

నీలగిరి, జనవరి 20: పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలు తెలుసుకొని వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో భాగంగా పలువురు బాధితుల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. 30 ఫిర్యాదులు రాగా సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు బదలాయించి వారితో మాట్లాడారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చేయాలన్నారు.

సాహిత్యలోకానికి 'రాధేయ' కృషి అభినందనీయం

● ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ మసన చెన్నప్ప

మల్లిఖార్జున్ దంపతులకు అవార్డు అందిస్తున్న నిర్వాహకులు

రామగిరి, జనవరి 20: తెలుగు సాహిత్యంలో మాతృకవి రాధేయ అందించిన సేవలు అభినందనీయమని ఓయూ తెలుగు శాఖ రిటైర్డ్ ప్రొఫెసర్ మసన చెన్నప్ప అన్నారు. సోమవారం నల్లగొండలో రాచమల్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాధేయతో పాటు ఆమె మాతృమూర్తి రాచమల్ల లచ్చమ్మ స్మారక పురస్కారాలను అందించారు. కార్యక్రమంలో చెన్నప్ప పాల్గొని మాట్లాడారు. అనంతరం చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్‌కు లచ్చమ్మ పురస్కారం, నల్లగొండకు చెందిన కవి రచయిత చింతోజు మల్లిఖార్జున్‌కు రాధేయ పురస్కారం అందించారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ ప్రొఫెసర్ రాచమల్ల శ్యాంసుందర్, కవులు, రచయితలు సాగర్ల సత్తయ్య, కృష్ణకౌండిన్య, గోగు వెంకటేశ్వర్లు, రావిరాల అంజయ్య, అనితకుమారి, పాదం ఐలయ్య, శ్రీవాణి, రాధేయ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

24న బహిరంగ వేలం

రామగిరి, జనవరి 20: నల్లగొండలోని ఛాయా సోమేశ్వరాలయం వద్ద కొబ్బరికాయాలు, పూజసామగ్రి అమ్ముకునే దుకాణాల నిర్వహణకు ఈ నెల 24న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ రాపోలు బాలకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఉదయం 10గంటల వరకు ఆలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

వధువు కావలెను

ఆర్య వైశ్య అబ్బాయి 36 M.Ed. పార్ట్ టైమ్ లెక్చరర్, వ్యవసాయం, 22 వేలు, ఆస్తి 70 లక్షలు, నల్లగొండ, వీరయ్య 9121325068, కోమట్ల అమ్మాయి కావలెను 1వ, M9HB, మునుగోడు రోడ్డు కు వ్రాయండి.
NLG-

PLOT FOR SALE
★యాదాద్రి టెంపుల్‌కి సమీపంలో మోత్కూర్ రోడ్, చీమల కొండూరులో రూ. 3,999/-లకే గజం భూమి అమ్మబడును. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. Ph: 7989747927.
NT-327005

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

'గ్రీవెన్స్'కు పెద్ద ఎత్తున తరలివచ్చిన బాధితులు

● తమ సమస్యలపై కలెక్టర్‌కు 150 మంది వినతులు

కలెక్టర్‌కు వినతిపత్రాలు అందిస్తున్న బాధితులు

నల్లగొండ, జనవరి 20: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేకు జిల్లా నలుమూలల నుంచి బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏకంగా 105 మంది కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రాలు అందించారు.

యాదాద్రి పవర్‌ప్లాంట్ బాధితుల వినతి

యాదాద్రి పవర్ ప్లాంట్ కోసం భూమి తీసుకున్న సమయంలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు ఇవ్వడం లేదని పలువురు బాధిత రైతులు సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందించారు. 2016లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దామరచర్ల మండలం వీర్లపాలెం, దుబ్బతండా, సాత్‌తండా గ్రామాలకు చెందిన గిరిజనులకు ఎకరాకు రూ.5.90లక్షల చొప్పున చెల్లించి 487 మంది రైతుల నుంచి 650 ఎకరాలు తీసుకుందని..భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు ప్లాంట్ ప్రారంభించే సమయంలో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఉద్యోగాలు ఇవ్వకుండానే ప్లాంట్ ప్రారంభించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

తమకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూమిని కొందరు కబ్జా చేశారని, దానిని స్వాధీనం చేసుకొని తమకు తిరిగి కేటాయించాలని కోరుతూ నకిరేకల్ గ్రామానికి చెందిన గిరిజనులు కలెక్టర్‌కు విన్నవించారు. జిల్లా కేంద్రంలో ఉన్న స్థలం, ఇంటిని ఏపీజీవీబీ బ్యాంక్ వారు వేలం వేయగా తాను రూ.60 లక్షలకు కొనుగోలు చేశానని, అయినా సదరు ఇంటివారే బలవంతంగా కబ్జా చేశారని జిల్లా కేంద్రానికి చెందిన గజ్జల నాగరాజు కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు.

గ్రామ సభలకు ఏర్పాట్లు చేయాలి

ఈ నెల 21 నుంచి నిర్వహించే గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని డీపీఓ వెంకయ్యను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పథకాల అర్హుల జాబితాలో పేర్లు లేనివారు ఈ నెల 21 నుంచి గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

నేడు జిల్లా కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జనవరి 20 : నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో 11 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు చేపడుతున్నందున మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏడీఈ వేణుగోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మిర్యాలగూడరోడ్డు, ప్రకాశంబజారు, మాన్యం చెల్క ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

నేడు చిట్యాలలో దివ్యాంగుల బస్‌పాస్ మేళా

చిట్యాల, జనవరి 20 : చిట్యాలలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం దివ్యాంగుల బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కమిషనర్ వీరేందర్, ఆర్‌టీసీ ప్రతినిధి కృష్ణారెడ్డి సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. పింఛను పొందే దివ్యాంగులందరూ సదరమ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, రూ.50 తీసుకొని రావాలని సూచించారు.

నేటి నుంచి నల్లగొండ మున్సిపాల్టీలో వార్డు సభలు

నీలగిరి, జనవరి 20 : నల్లగొండ మున్సిపాల్టీలో వార్డు సభలను ఈ నెల 21నుంచి 24వరకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డులు, రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక కోసం సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 21న 1నుంచి 12 వార్డు వరకు, 22న 13 నుంచి 24 వార్డు వరకు, 23న 25 నుంచి 36 వార్డు వరకు, 24న 37 నుంచి 48 వార్డుల వరకు సభలు నిర్వహిస్తామని తెలిపారు. వార్డు ప్రజలు పాల్గొని తమ సమస్యలు, అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు.

బీఆర్ఎస్ నాయకులకు మాజీ ఎమ్మెల్యే భగత్ పరామర్శ

అంతయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా/పెద్దవూర, జనవరి 20 : మండలంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులను సోమవారం సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పరామర్శించారు. ఇటీవల ప్రమాదానికి గురైన పెద్దవూర మాజీ ఎంపీపీ కురాకుల అంతయ్యను హాలియాలోని ఆయన ఇంట్లో పరామర్శించారు. పెద్దవూర మండలం పోతునూరు గ్రామానికి చెందిన ముత్యాల యాదగిరిని, తెప్పలమడుగు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తరి పెద్దులును పరామర్శించారు. హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నడ్డి లక్ష్మయ్య తల్లి లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు జఠావత్ రవినాయక్, ఎస్టీసెల్ అధ్యక్షుడు రవినాయక్, నాయకులు పొదిల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కిష్ణయ్య, కంచర్ల శశిధర్‌రెడ్డి, కురాకుల రవి, నడ్డి సత్యం, నల్లబెట్టి భాస్కర్, శ్రీకర్‌నాయక్, రవిందర్‌రెడ్డి, తుడుం రాకేశ్‌రాజు, రాజశేఖర్ ఉన్నారు.

గంజాయి విక్రయిస్తున్న నిందితుల అరెస్ట్

● డీఎస్పీ కొలను శివరాంరెడ్డి

నీలగిరి, జనవరి 20 : గంజాయి విక్రయించడంతో పాటు దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి తెలిపారు. సోమవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నార్కట్‌పల్లి పట్టణ శివారులోని మద్రాస్ ఫిల్టర్ కాఫీ షాపునకు దగ్గరలో గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ క్రాంతికుమార్ దాడి చేసి అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి హైదరాబాద్‌లోని హయత్‌నగర్ బంజారా కాలనీలో స్థిరపడిన కొడావత్ విక్రమ్, వడ్త్యా నాగరాజు, ధనావత్ సందీప్, జరుప్లా నవీన్‌కుమార్‌గా గుర్తించినట్లు చెప్పారు. ఈజీ మనీకి అలవాటు పడిన నిందితులు చిన్నతనం నుంచే దొంగతనాలకు అలవాటు పడినట్లు పేర్కొన్నారు. వీరు హైదరాబాద్‌లోని ధూల్‌పేట నుంచి గంజాయి తీసుకొచ్చి చిన్న ప్యాకెట్లుగా మార్చి నార్కట్‌పల్లిలో ఎంజీయూ, కామినేని విద్యార్థులతో పాటు ఇతరులకు అమ్ముతున్నట్లు విచారణలో తేలిందన్నారు. గతంలో దొంగతనాలకు ప్పాడడంతో కొడావత్ విక్రమ్‌పై 20 కేసులు, వడ్త్యా నాగరాజుపై 11కేసులు, ధనావత్ సందీప్‌పై 23కేసులు, జరుప్లా నవీన్‌కుమార్‌పై నాలుగు కేసులు ఉన్నట్లు తెలిపారు. జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత కూడా బైకుల దొంగతనాలు చేస్తున్నారు. ప్రస్తుతం వీరిపై నార్కట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో నాలుగు కేసులు, చౌట్టుప్పల్‌లో మూడు కేసులు, వనస్థలిపురంలో ట్యాబ్ దొంగతనం, సరూర్‌నగర్‌లో ఇంట్లో చోరీ చేసిన కేసులు ఉన్నట్లు వెల్లడించారు. వారి నుంచి 2కేజీల గంజాయి, నాలుగు బైక్‌లు, ఒక ట్యాబ్ స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వివరించారు. సమావేశంలో నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ క్రాంతికుమార్, ఏఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

నల్లగొండ, జనవరి 20: గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి 5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశానికి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని యాదాద్రి జోనల్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ విద్యారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతి వరకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. దాంతో పాటు ఎస్సీ గురుకులం గౌలిదొడ్డి, అలుగునూరులో 6,9వ తరగతుల్లో.. రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్‌గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్, ఖమ్మం, పరిగి ఎస్టీ గురుకులం ఎస్ఓఈలో 8వ తరగతిలో ప్రవేశానికి తరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత, ఆసక్తి ఉన్న వారు https:||tgcet.cgg.gov.in ద్వారా రూ.100 ఫీజు చెల్లించి, కులం, ఆదాయం, ఆధార్, బర్త్ సర్టిఫికెట్స్‌తో పాటు ఫొటో జత చేసి దరఖాస్తులు అందించాలని సూచించారు.

శాలిగౌరారం ఏపీఎంగా రాములు

శాలిగౌరారం, జనవరి 20 : ఐకేపీ ఏపీఎంగా ధర్నబోయిన రాములు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన జానకి బదిలీపై వెళ్లడంతో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన రాములును నియమించారు. ఈ సందర్భంగా రాములుకు ఉద్యోగులు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సైకాలజిస్ట్ జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, జనవరి 20: తెలంగాణ సైకాలజిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన పోకల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. సోమవారం సంఘం సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర అధ్యక్షుడు మోతుకూరి రామ్‌చందర్ అధ్యక్షన నిర్వహించి జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా అరుణ శోభ, ఉపాధ్యక్షులుగా జి.రాజు, పి.వైష్ణవిదేవి, కోశాధికారిగా కె.రమేశ్, సంయుక్త కార్యదర్శులుగా జోగయ్య, మన్నెం సైదులు, కార్యవర్గ సభ్యులుగా సూర్యనారాయణ, మల్లేశం ఎన్నికయ్యారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలని వినతి

మిర్యాలగూడ రూరల్,జనవరి 20 : అక్రమాలకు పాల్పడుతున్న మండలంలోని అవంతీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి గాయత్రిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతు గ్రామస్తులు సోమవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు నల్లగొండలో వినతిపత్రం అందించారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను రిజిస్ట్రేషన్ చేయించలేదని, ఇన్సూరెన్స్ చెల్లించకుండానే చేసినట్లు డబ్బులు డ్రా చేశారని ఆరోపించారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా తాను అక్రమాలకు పాల్పడలేదని, తనపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు.

ఆర్టీసీ కాలనీలో చోరీ

నీలగిరి, జనవరి 20 : నల్లగొండ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలోని ఇంట్లో దొంగలు చొరబడి 14 తులాల బంగారు నగలు, నగదు ఎత్తుకెళ్లినట్లు టూటౌన్ ఎస్ఐ రావుల నాగరాజు తెలిపారు. బీఎస్ఎన్ఎల్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేసి రిటైర్ అయిన మేకల ప్రసాద్ కూతురు అమెరికాలో, కుమారుడు ఢిల్లీలో ఉంటున్నారు. పండుగకు కూతురు అమెరికా నుంచి రాగా తిరిగి ఆమెను పంపించేందుకు ఈ నెల 17న హైదరాబాద్‌కు వెళ్లాడు. అనంతరం రెండు రోజులు బంధువుల ఇంట్లో ఉండి సోమవారం ఇంటికి రాగా ఇంటి తలుపులు తెరచి ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు వచ్చి పరిశీలించగా తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించిన దొంగలు ఇంట్లో ఉన్న బంగారు నగలు, నగదును ఎత్తుకెళ్లారు. పోలీసులు క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. ఘటనా స్థలాన్ని డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ రాఘవరావు పరిశీలించారు.

ఉపాధ్యాయుల నిరసన

శాలిగౌరారం/త్రిపురారం, జనవరి 20 : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడెం ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడి చేసిన మతోన్మాదులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం శాలిగౌరారం మండలంలోని పెర్కకొండారం, తిపురారం మండలంలోని పెద్దదేవులపల్లి జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. మధ్యాహ్నం భోజనం విరామం సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బి. వెంకటేశం, ఉపాధ్యాయులు లింగారెడ్డి, రాములు, వెంకన్న, యాదగిరి, రమేశ్, అల్లావుద్దీన్, బాణావత్ సైదులునాయక్, మల్లారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎం.రామారావు, ఏ.వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ఇనయతుల్లా, గోవర్ధన్‌రెడ్డి, రాములు, జ్యోతి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌కు డీఎస్పీ నాయకుల పోస్టుకార్డులు

నల్లగొండ, జనవరి 20: బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన కోసం మూడు డిమాండ్లపై ధర్మ సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి లక్ష ఉత్తరాలు రాస్తున్నామని, అందులో భాగంగా నల్లగొండ నుంచి సోమవారం పోస్టు కార్డులు పంపినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు తలారి రాంబాబు తెలిపారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండావిష్కరణ వద్ద అంబేద్కర్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలని, విద్యాసంస్థల్లో ఉదయం ప్రార్థన సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను చదివించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, శంకర్, జగన్, ఎల్లయ్య, వినోద్, గిరి, నరహరి పాల్గొన్నారు.

'కొత్తగా పాస్‌బుక్స్ వచ్చిన వారూ రైతు భరోసాకు అర్హులే'

నల్లగొండ, జనవరి 20: ఈ నెలలో కొత్తగా పట్టాదారు పాస్‌బుక్స్ వచ్చిన రైతులు కూడా రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు నమోదు చేసుకున్న వారితో పాటు ఇంకా నమోదు చేసుకోనివారు, కొత్తగా పాస్ బుక్స్ తీసుకున్న వారు కూడా గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో రైతు బంధు వచ్చిన రైతులు తమ బ్యాంక్ ఖాతాను మార్చాలనుకుంటే కొత్త ఖాతా నంబర్‌ను సంబంధిత ఏఓకు ఇచ్చి అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు.

ముగిసిన క్రీడా పోటీలు

చండూరు, జనవరి 20: చండూరు మున్సిపాలిటీలో నిర్వహించిన క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. విన్నర్‌గా 8వార్డు టీం, రన్నరప్‌గా 1వ వార్డు టీం నిలువగా 8వ వార్డు కౌన్సిలర్ తోకల వెంకన్న, భూతరాజు దశరథ బహుమతులు అందించారు. కార్యక్రమంలో గండూరి జనార్దన్, కారింగు యాదయ్య, తమ్మడగొని మల్లేశ్, పిట్టల రాంబాబు, వేణు పాల్గొన్నారు.

బొలేరో ఢీకొని వ్యక్తి మృతి

చిట్యాల, జనవరి 20 : బైక్‌ను బొలేరో వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వెల్మినేడులో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ ఎన్. ధర్మ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా ముసునూరు మండలం చిన్న బోయినపల్లి గ్రామానికి చెందిన జువ్వనపూడి విక్రమ్ సంక్రాంతి పండుగకు తన స్వగ్రామానికి వెళ్లాడు. సోమవారం బైక్‌పై హైదరాబాద్‌కు బయల్దేరాడు. వెల్మినేడు గ్రామ శివారులో ఎదురుగా రాంగ్‌రూట్‌లో అతివేగంగా వచ్చిన బొలేరో వాహనం ఢీకొట్టింది. దాంతో అతను తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరి విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

బీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఆటో యూనియన్ నాయకులకు నియామకపత్రాలు అందిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మిర్యాలగూడ, జనవరి 20: బీఆర్‌టీయూ రాష్ట్ర అనుబంధ సంస్థ అయిన తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ క్యాలెండర్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నాజర్‌అలీమీర్జా ఆధ్వర్యంలో పలువురు సంఘం నాయకులు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌ల